భూధరమో సాగరమో
భూతలమో ఆకసమో
భరత ధరణి నాగృహం
భరతజాతి నా అహం

౧. రామకథ మధువనమే
రమ్యసుధా ఫలమయము
కిరీటియను మహాయోధు
వరించినది భారతము

౨. మహాబోధి నీడలోన
మహిమగనిన గౌతముడు
అన్ని దేశములయందును
అందరిలో ప్రియతముడు

౩. అహింసతో హృదయాలను
అవలీలగ గెలిచినట్టి
మహాత్ముడే దేశానికి
మహనీయ మహాజ్యోతి